# ఇండిగోకు కేంద్రం గట్టి షాక్

## ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత

### పౌరవిమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు

**న్యూఢిల్లీ,డిసెంబర్9:** దేశవ్యాప్తంగా ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఇండిగోకు కేంద్రం గట్టి షాక్ ఇచ్చింది. ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత విధిస్తున్నట్టు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు ప్రకటించారు. తద్వారా విమాన సేవలను స్థిరీకరించడం సాధ్యమవు తుందన్నారు. ఇండిగో సేవలపై వివరణ కోరేందుకు సీఈఓ పీటర్ ఎల్బర్స్‌కు మంగళవారం పౌరవిమానయాన శాఖ సమన్లు జారీ చేసింది. ఈ భేటీ అనంతరం మంత్రి తన నిర్ణయం ప్రకటించారు. ఇండిగో అంతర్గత నిర్వహణలో వైఫల్యం, విమాన షెడ్యూళ్లు, కమ్యూనికేషన్ సరిగా లేకపోవడం వల్ల చాలా మంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొన్నారని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ప్రస్తుతం విచారణ జరుగుతోందని, అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు.

TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

# తిరుమల పరకామణి చోరీ కేసు

## హైకోర్టుకు మరో నివేదికను సమర్పించిన సీఐడీ

**అమరావతి,డిసెంబర్9** తిరుమల పరకామణి చోరీ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసుకు సంబంధించి మరో నివేదికను హైకోర్టుకు సీఐడీ సమర్పించింది. తిరుమల శ్రీవారి పరకామణి చోరీ కేసు లోక్ అదాలత్ వద్ద రాజీ వ్యవహారంపై సీఐడీ అదనపు నివేదికను వేసింది. అదనపు నివేదికను మరో రెండు సెట్లను సీల్డ్ కవర్లో రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు సమర్పించాలని సీఐడీకి హైకోర్టు ఆదేశించింది. లోక్ అదాలత్ అవార్డ్ చట్టబద్ధతను తేల్చేందుకు విచారణ జరుపుతున్న సీజే నేతృత్వంలోని ధర్మాసనం పరిశీలన నిమిత్తం నివేదికలు వారి ముందు ఉంచాలని రిజిస్ట్రీకి న్యాయస్థానం స్పష్టీకరించింది. అదనపు నివేదికను పరిశీలించి తగిన ఉత్తర్వులు జారీ చేసేందుకు తదుపరి విచారణను బుధవారం నాటికి హైకోర్టు వాయిదా వేసింది.కాగా.. అంతకు ముందే పరకామణి చోరీ కేసు రాజీ వ్యవహారం, రవికుమార్ ఆస్తులపై నివేదికలను సీఐడీ అధికారులు సీల్డ్ కవర్‌లో హైకోర్టుకు అందజేసిన విషయం తెలిసిందే. సీఐడీ నివేదికను తమకు అందజేసేలా ఆదేశాలు ఇవ్వాలన్న రవికుమార్ తరపు సీనియర్ న్యాయవాది అభ్యర్థనను కూడా న్యాయస్థానం తోసిపుచ్చింది. కాగా.. 2023 ఏప్రిల్ 29న పరకామణి విధుల్లో రవికుమార్ అమెరికన్ డాలర్లను అపహరిస్తూ దొరికిపోయాడు.

సంపుటి : 1 సంచిక : 102 బుధవారం 10-12-2025 ఎడిటర్ : ముఖేష్ వీరంటి పేజీలు: 5 వెల : 5 రూ/.

# రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఊతం..

## రెండో రోజు మొత్తం రూ.1,11,395 కోట్ల పెట్టుబడులు

### సీఎం రేవంత్ సమక్షంలో పలు కంపెనీల ఒప్పందాలు



**హైదరాబాద్,డిసెంబర్9:** ఫ్యూచర్ సిటీలో ప్రతిష్ఠాత్మ కంగా నిర్వహిస్తున్న రైజింగ్ తెలంగాణ ప్రభుత్వం గ్లోబల్ సమిట్ రెండో రోజు భారీ పెట్టుబడులు సమకూ రాయి. వివిధ కంపెనీలు తమ పెట్టుబడులను ప్రకటిం చాయి. ఈ మేరకు సిఎం రేవంత్ సమక్షంలో పలు ఒప్పందాలు సాగాయి. పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశాలకు చెందిన వివిధ కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి. వివిధ కంపె నీల ప్రతినిధులతో వరుస సమావేశాలతో సీఎం బిజీ బిజీగా ఉన్నారు. ఆయన సమక్షంలో పలు కంపెనీలు ఎంవో యూ లు కుదుర్చు కుంటున్నాయి. తాజాగా రేవంత్‌రెడ్డితో గోద్రెజ్ జెర్సీ సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ ఫిరోజ్ షా గోద్రెజ్, గ్రూప్ ప్రెసిడెంట్ రాకేశ్ స్వామి సమావేశమ య్యారు. హైదరాబాద్‌లో తమ సంస్థ విస్తర ణపై ఫిరోజ్‌షా గోద్రెజ్ సీఎంతో చర్చిం చారు. పాలు, ఎఫ్ ఎం సీజీ, రియల్ ఎస్టేట్, ఆయిల్ పామ్ విభా గాల్లో పెట్టుబ డులు పెట్టేం దుకు ఆ సంస్థ ఆసక్తి కనబ రిచింది. మరో వైపు సుమ ధుర గ్రూప్, టీసీసీఐ తైవాన్ గ్రూప్ తెలం గాణ ప్రభుత్వం తో ఎంవో యూలు కుదుర్చు కున్నాయి. మిగతా 5లో...

# రెవెన్యూ సేవలను మరింత సులభతరం

- రియల్‌టైమ్‌లో పట్టాదారు పాస్ పుస్తకాలు
- ఆటో మ్యుటేషన్ జరగాల్సిందే
- 2027 డిసెంబర్ నాటికి భూముల రీసర్వే పూర్తి
- రెవెన్యూ అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు
- పాస్‌పోర్ట్ తరహా కార్యాలయాలను ఏర్పాటు చేస్తామన్న మంత్రి



**అమరావతి,డిసెంబర్9:** రెవెన్యూ సేవలను మరింత సులభతరం చేయాలని ఆ శాఖ ఉన్నతాధి కారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రియల్‌టైమ్‌లో పట్టాదారు పాస్ పుస్తకాలు ఆటో మ్యుటేషన్ జరగాలని ఆయన పేర్కొన్నారు. 2027 డిసెంబర్ నాటికి భూముల రీసర్వే పూర్తి కావాలని ఆయన ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. మంగళ వారం సచివాల యంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తోపాటు ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. పట్టాదారు పాస్ పుస్తకం కోసం భూ యజమానులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని ఈ సందర్భంగా వారికి సూచించారు. రెవెన్యూ శాఖలో ఏడాదిలోగా పూర్తి ప్రక్షాళన జరగాలని వారికి తెలిపారు. ప్రతి నెలా రెవెన్యూ శాఖపై సమీక్ష నిర్వహిస్తానని వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు.

మిగతా 5లో...



# జపాన్‌లో భారీ భూకంపం..

- రిక్టార్ స్కేల్‌పై 7.2 తీవ్రత నమోదు
- భారీగా ఎగసిపడుతున్న రాకాసి అలలు
- సునామీ హెచ్చరికలు జారీ!

5 లో..



# తెలంగాణలో చలి పంజా..

- గణనీయంగా పెరిగిన
- చలి తీవ్రత
- సాధారణంకంటే
- కనిష్ట ఉష్ణోగతలు నమోదు

5 లో..

## భారత్‌లో రూ. 1.5 లక్షల

# కోట్లు పెట్టుబడి..

- మైక్రోసాఫ్ట్ సిఇవో సత్య నాదెళ్ల ప్రకట
- ప్రధాని మోడీతో భేటీలో పలు అంశాలపై చర్చ
- స్వాగతించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,డిసెంబర్9:** మైక్రోసాఫ్ట్ అధినేత సత్య నాదెళ్ల మంగళవారం ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడిన ఇండియాలో పెడుతున్నట్లు సత్య నాదెళ్ల ప్రకటించారు. ఇది భారతదేశ ఆశయాలకు మద్దతు ఇస్తుందని చెప్పారు. భారతదేశ ఎఐ ఫస్ట్ ఫ్యూచర్‘ నిర్మించేందుకు, డెవలప్ చేసేందుకు శ్రీ17.5 బిలియన్లు అంటే రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టడానికి కట్టుబడి ఉన్నట్లు వెల్లడించారు. భారతదేశం ఎఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు సత్యానాదెళ్ల ప్రధాని నరేంద్రమోడీకి థాంక్స్ చెప్పారు. ఆసియాలోనే మైక్రోసాఫ్ట్ అతిపెద్ద పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. మోడీతో మీటింగ్ గురించి నాదెళ్ల ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ‘భారతదేశ ఏఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు, దేశ ఆశయాలకు మద్దతు ఇవ్వడానికి, ఇండియా ఏఐ ఫస్ట్ ఫ్యూచర్‌కు అవసరమైన మౌలికసదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను నిర్మించడంలో సహాయపడటానికి జాశ్రీ17.5 బిలియన్ల పెట్టుబడి నిబద్ధతకు కట్టుబడి ఉన్నామని అన్నారు.గూగుల్, అమెజాన్ కూడా భారత్‌లో డేటా సెంటర్లు, ఏఐ హబ్‌ల ఏర్పాటులో బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించాయి. అక్టోబర్‌లో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. ఏపీలోని విశాఖపట్నంలో ఏఐ



హబ్ కోసం 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రణాళికను వెల్లడించారు. ప్రముఖ టెక్నాలజీ సంస్థ మైక్రోసాఫ్ట్ భారత్‌లో భారీ పెట్టుబడి పెట్టనుంది. భారత్ తన ఏఐ లక్ష్యాలను చేరుకోవడానికి 17.5 బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టనున్నట్లు కంపెనీ సీఈఓ సత్య నాదెళ్ల ప్రకటించారు. ప్రధాని నరేంద్రమోదీతో మంగళవారం భేటీ అయిన ఆయన.. ఈ పెట్టుబడి గురించి ఎక్స్ వేదికగా ప్రకటన చేశారు. భారత్‌లో ఏఐ అవకాశాలపై స్ఫూర్తిదాయక సంభాషణ తమ మధ్య జరిగిందని పేర్కొంటూ ప్రధాని మోదీతో ఉన్న చిత్రాన్ని పోస్ట్ చేశారు. దేశ ఏఐ ఆశయాలకు మద్దతుగా పెద్దమొత్తంలో పెట్టుబడి పెట్టనున్నట్లు సత్యానాదెళ్ల ప్రకటించారు. ఇది ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి అని పేర్కొన్నారు. భారత్‌లో కృత్రిమ మేధ రంగానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను అందించేందుకు ఈ నిధులను వినియోగిస్తామన్నారు.

# తెలంగాణ టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

- మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు
- ఒక్కో పరీక్షకు మూడురోజుల గ్యాప్

**హైదరాబాద్,డిసెంబర్9:** తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌ను రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసింది. 2026 మార్చి నెల 14వ తేదీ నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలంగాణ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ మంగళవారం అధికారికంగా ప్రకటించింది. పరీక్షల నిర్వహణకు సంబంధించి పూర్తి టైమ్‌టేబుల్‌ను విడుదల చేస్తూ, విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ఎస్ఎస్‌సీ బోర్డు షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 14న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకెండ్ లాంగ్వేజ్, 23న ఇంగ్లీష్, 28న గణితం, ఏప్రిల్ 2న ఫిజిక్స్, ఏప్రిల్ 7న బయాలజీ, ఏప్రిల్ 13న సోషల్ స్టీడీస్ పరీక్షలు జరగనున్నాయి. ఏప్రిల్ 15న ఒకేషనల్ కోర్సు పేపర్-1 భాషా పీరీక్ష, ఏప్రిల్ 16న ఒకేషనల్ కోర్సు పేపర్-2 భాషా పరీక్ష జరగనుంది. ఈ షెడ్యూల్ ప్రకారం ప్రతి పరీక్షకు మధ్య మూడు రోజుల గ్యాప్‌ను కల్పించారు. దీని ద్వారా విద్యార్థులు ఒక పరీక్ష నుంచి మరో పరీక్షకు సమగ్రంగా సిద్ధమయ్యే అవకాశం ఉంటుందని బోర్డు పేర్కొంది. గతంలో ఒకటి లేదా రెండు రోజుల గ్యాప్‌తో పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఆ పరిస్థితిని దృష్టిలో ఉంచుకునే ఈసారి గ్యాప్‌ను పెంచామని అధికారులు వెల్లడించారు. మార్చి 14న మొదటి భాష పరీక్షతో ఎస్ఎస్‌సీ పరీక్షలు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత రెండో భాష, మూడో భాష (ఆంగ్లం), గణితం, సైన్స్ (ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్), సామాజిక శాస్త్రం పరీక్షలు వరుసగా నిర్వహిస్తారు. ఏప్రిల్ 13న చివరిగా సోషల్ స్టడీస్ పరీక్షతో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ముగియనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఎక్కువ భాగం పరీక్షలు జరుగుతాయని బోర్డు స్పష్టం చేసింది. సైన్స్ అంశాలకు సంబంధించిన పరీక్షలకు నిర్ణీత సమయం కొద్దిగా భిన్నంగా ఉంటుందని అధికారులు తెలియజేశారు. వృత్తి విద్య (వొకేషనల్) విద్యార్థులు, ఓపెన్ స్కూల్ విద్యార్థులకు కూడా ఇదే షెడ్యూల్ వర్తిస్తుందని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని బోర్డు అధికారులు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రశ్న పత్రాల గోప్యతకు ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అలాగే హాల్‌టికెట్ల పంపిణీ, పరీక్ష కేంద్రాల కేటాయింపును ముందుగానే పూర్తి చేస్తామని తెలిపారు. విద్యార్థులు పరీక్షల టైమ్‌టేబుల్‌ను గమనించి, ప్రణాళికబద్ధంగా చదువు కొనసాగించాలని అధికారులు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడమే లక్ష్యంగా ఈ షెడ్యూల్‌ను రూపొందించినట్లు బోర్డు స్పష్టం చేసింది.

## రాజ్యాంగాన్ని గుప్పిట్లో

# పెట్టుకునే కుట్ర

- ఆర్ఎస్ఎస్ చేతుల్లోకి రాజ్యాంగ వ్యవస్థలు
- సర్‌పై చర్చలో రాహుల్ ఘాటు విమర్శలు

**న్యూఢిల్లీ,డిసెంబర్ 9** రాజ్యాంగ వ్యవస్థలను చేతుల్లోకి తీసుకోవడమే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఎజెండా అని, ఆ ఎజండానే ప్రభుత్వం అమలు చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై మంగళవారం నాడు లోక్‌సభలో జరిగిన చర్చలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ వాదులకు సమాన త్వంపై నమ్మకం లేదని, అన్ని వ్యవస్థలపైనా ఆధిపత్యం చూపుతు న్నారని విమర్శించారు. ఎన్నికల వ్యవస్థను సైతం ఆర్ఎస్ఎస్ తన గుప్పిట్లో ఉంచుకుందని ఆరోపించారు. ఇప్పటికే దేశంలోని విద్యావ్యవస్థను మార్చేశారని, దేశంలోని వైవిధ్యాన్ని నాశనం చేస్తున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్ వ్యతిరేకులను ప్రభుత్వం టార్గెట్ చేస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకే ఈసీని వాడుకుంటున్నారని, క్షేత్ర స్థాయిలో ఎన్నికల సంస్కరణలు అమలు కావడం లేదని రాహుల్ ఆరోపించారు. ఈసీ నియామ కంలో మోదీ, అమిత్‌షాకు ఎందుకంత ఆసక్తి అని ప్రశ్నించా రు. ఎన్నికల కమిషనర్లకు మోదీ, అమిత్‌షా బహుమతులిస్తున్నారని, సీబీఐ, ఈడీలను ప్రభుత్వం తన గుప్పిట్లో ఉంచుకుందని ఆరోప ణలు గుప్పించారు. కేంద్రం, ఎన్నికల సంఘం కుమ్మకయ్యా యని, తాను నిజాలు మాట్లాడు తుంటే బీజేపీ జీర్ణించుకోలేక పోతోందని అన్నారు. తాను ఏదీ తప్పుగా మాట్లాడలేదని, పూర్తి ఆధారాలతోనే మాట్లాడుతున్నానని చెప్పారు. ఎన్నికల సంస్కరణలపై కేంద్రం గొప్పలు చెప్పుకుంటోందని రాహుల్ విమర్శించారు. ఉత్తరప్ర దేశ్, హరియాణాలో పలు చోట్ల



'ఓట్ చోరీ' జరిగిందన్నారు. ఎన్నికల సీసీ ఫుటేజ్‌ను ధ్వంసం చేశారని, ఫేక్ ఓట్లపై ఈసీ క్లారిటీ ఇవ్వలేదని చెప్పారు. తాను అడిగిన ప్రశ్నలకు ఇప్పటికీ ఈసీ సమాధానం ఇవ్వలేదని అన్నారు.

## ప్రయాణికులు కేంద్రంగా

# విమానయాన రంగం

- డీజీసీఏ నివేదిక ఆధారంగా ఇండిగోపై చర్యలు
- లోక్‌సభలో మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

**న్యూఢిల్లీ,డిసెంబర్9:** భారతదేశ విమానయాన రంగాన్ని ప్రయాణీకుల కేంద్రీకృతంగా మార్చడానికి దీర్ఘకాలిక చర్యలు చేపట్టామని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఇండిగో సంక్షోభంపై కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు మంగళవారం లోక్‌సభలో కీలక ప్రకటన చేశారు. ఇండిగో కార్యకలాపాలు వేగంగా స్థిరీకరించబడుతున్నాయని తెలిపారు. భద్రత పూర్తిగా అమలులో ఉందని అన్నారు. సంక్షోభానికి ఇండిగో విమానయాన సంస్థే జవాబుదారీగా ఉందని స్పష్టం చేశారు. ఇండిగో సంస్థకు షోకాజ్ నోటీసులు కూడా ఇచ్చామన్నారు. ఇండిగో సంస్థ ప్రణాళికా వైఫల్యాలు, నిబంధనలను పాటించకపోవడం వల్లే ప్రయాణీకులకు ఇంత ఇబ్బంది కలిగిందని తెలిపారు. దేశవ్యాప్తంగా అని ఇతర విమానయాన సంస్థలు సజావుగా నడుస్తున్నాయని అన్నారు. అన్ని విమానాశ్రయాల్లో సాధారణ పరిస్థితులు ఉన్నాయని, రద్దీ ఇబ్బందులు లేవని చెప్పారు. రీఫండ్, బ్యాగేజ్ ప్రయాణీకులకు అందజేయడం వంటి సహాయక చర్యలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. డీజీసీఏ ఇండిగో సంస్థకు షో-కాజ్ నోటీసులు జారీ చేసి దర్యాప్తు చేపట్టిందని వెల్లడించారు. నివేదిక ఆధారంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలి చెప్పారు.

# 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్యంపై ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు

**- మూడు ట్రిలియన్ డాలర్ల దిశగా రాష్ట్ర ప్రయాణం - అమలు విధానంపై స్పష్టత కోరిన ఉప సీఎం**



**హైదరాబాద్, డిసెంబర్ 9**
తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన తెలంగాణ రైజింగ్ 2047 దృష్టిపత్రంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క స్పందిస్తూ రాష్ట్ర ఆర్థిక లక్ష్యాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల భారీ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని స్వాగతించిన ఆయన, ఈ లక్ష్యాన్ని సాధించే దిశగా స్పష్టమైన అమలు ప్రణాళికలను ప్రజలకు తెలియజేయడం అవసరమని అన్నారు. ఉప ముఖ్యమంత్రి వ్యాఖ్యానిస్తూ, ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సుమారు 185 బిలియన్ డాలర్ల వద్ద ఉన్నప్పటికీ, దాన్ని మూడు ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలంటే ముందెన్నడూ లేని స్థాయిలో ఉత్పాదకత, ఆవిష్కరణలు, పెట్టుబడులు రావాల్సి ఉంటుందని గుర్తుచేశారు. "నినాదాలు కాదు, బలమైన పునాదులు కావాలి. గ్రామం నుంచి నగరం వరకు ప్రతి ఒక్కరిని ఈ అభివ ృద్ధి ప్రయాణంలో భాగస్వామ్యం చేయడం అవసరం" అని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'క్యూర్%--%ప్యూర్%--%రేర్' అనే నగర, పట్టణ పరిసరాలు, గ్రామాల అభివ ృద్ధి నమూనా సరికొత్తదే అయినా, దానికి కావాల్సిన నిధుల కేటాయింపు, మౌలిక వసతుల విస్తరణ, ఉద్యోగావకాశాల పెంపు వంటి అంశాలపై కార్యాచరణ పథకాలు ప్రజలు తెలియజేయాలని కోరారు."వరంగల్ నేసవాడు నుంచి నిజామాబాద్ రైతు వరకు ప్రతి పౌరుడి జీవన ప్రమాణాలు మెరుగుపరిచే మార్గంలోనే %ఖవశ్రీఖఅస్త్రుఖఖ =అంఅఅస్త్ర% 2047 సఫలమవుతుంది," అని ఉప ముఖ్యమంత్రి అన్నారు.
ప్రభుత్వం కేవలం నియంత్రణ సంస్థగా కాకుండా పరిశ్రమలకు భాగస్వామ్యంగా మారాలన్న ఆలోచనను ఆయన అభినందించారు. అయితే, భాగస్వామ్యం అంటే పెట్టుబడులకు తోడ్పడడమే కాదు, ఆవిష్కరణల ప్రమాదాలను కూడా పంచుకోవడం అని స్పష్టం చేశారు. పరిశ్రమలకు అవకాశం ఇవ్వడంతో పాటు, ప్రజా ప్రయోజనాలను కాపాడే విధానాలు కూడా సమానంగా అమల్లో ఉండాలని సూచించారు. మూడు ట్రిలియన్ డాలర్ల ప్రయాణం అత్యంత సవాలుతో కూడుకున్నదేనని ఉప ముఖ్యమంత్రి అంగీకరించినప్పటికీ, ప్రభుత్వం, పరిశ్రమలు, ప్రజలు కదలితే ఈ లక్ష్యం సాధ్యమేనని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణను భారతదేశం, ఆసియారెండింటికీ ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.

# ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు

**- తెలంగాణ మోడల్ 2047తో రాష్ట్ర గృహ నిర్మాణ దిశను మార్చనున్నామన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**- అఫోర్డబుల్ హౌసింగ్ కోసం సరికొత్త విధాన రూపకల్పన- తెలంగాణను జాతీయ మోడల్‌గా తీర్చిదిద్దే లక్ష్యం**




**హైదరాబాద్, డిసెంబర్ 9**
రాష్ట్రంలోని ప్రతి కుటుంబం గౌరవప్రదంగా, ఉన్నత ప్రమాణాలతో జీవించేందుకు సొంత ఇంటి వసతి కల్పించడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ మహా సంకల్పమని గ ృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రైజింగ్ 2047-గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగిన 'అఫోర్డబుల్ హౌసింగ్ పాలసీ ఫర్ అర్బన్ ఫ్యూచర్ - తెలంగాణ మోడల్ 2047' కార్యక్రమంలో పాల్గొని ఆయన కీలక ఉపన్యాసం చేశారు. మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తున్న తెలంగాణ మోడల్ ఆఫ్ అఫోర్డబుల్ హౌసింగ్ -2047 నగరీకరణ వేగంగా పెరుగుతున్న ఈ తరుణంలో దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఆర్థికంగా అందుబాటులో ఉండే, పర్యావరణానికి అనువైన, సాంకేతికత ఆధారిత గ ృహ నిర్మాణ విధానానికి తెలంగాణ దిశా నిర్దేశం చేస్తోందని తెలిపారు. "అభివ ృద్ధి నగరాల్లో మాత్రమే కాదు, రాష్ట్రంలోని ప్రతి కుటుంబ జీవితంలో ప్రతిఫలించాలి. అదే మా లక్ష్యం" అని ఆయన అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో ఇందిరమ్మ పథకం ద్వారా 42 లక్షల ఇళ్లు నిర్మించగా, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే ధోరణిలో ముందుకు సాగుతోందని మంత్రి గుర్తుచేశారు. ప్రస్తుతం 3.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉండగా, మధ్య తరగతి కుటుంబాల కోసం గ ృహనిర్మాణ సంస్థలు, రాజీవ్ స్వగ ృహ కార్పొరేషన్ ద్వారా సుమారు ఒక లక్ష గ ృహాలు నిర్మిస్తున్నామని వివరించారు. పట్టణ ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా సమతుల్య అభివ ృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్న 'గ ృహ నిర్మాణ తెలంగాణ నమూనా - 2047' వైపు ప్రభుత్వం చారిత్రక అడుగులు వేస్తోందని స్పష్టం చేశారు. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో రీజినల్ రింగ్ రోడ్ మరియు ఔటర్ రింగ్ రోడ్ మధ్యలో కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు తరహాలో పేద, మధ్య తరగతి ప్రజల కోసం భారీ గ ృహ నిర్మాణ ప్రణాళిక రూపొందిస్తున్నామని మంత్రి వెల్లడించారు. కొత్తగా సిద్ధం చేస్తున్న అఫోర్డబుల్ హౌసింగ్ విధానంలో ఇటీవల ప్రకటించిన జోన్లకు అనుగుణంగా ప్రత్యేక మార్గదర్శకాలు అమలు చేస్తామని చెప్పారు.ఈ విధానం దేశవ్యాప్తంగా గ ృహనిర్మాణ అభివ ృద్ధికి ఒక మార్గదర్శకంగా నిలుస్తుందన్న నమ్మకాన్ని మంత్రి వ్యక్తం చేశారు. "సొంత ఇంటి కల ప్రతి కుటుంబానికి నెరవేరాలన్నదే ప్రభుత్వం పెట్టుకున్న పెద్ద లక్ష్యం. తెలంగాణ మోడల్ దేశానికి గర్వకారణమవుతుంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధి అభిజిత్ శంకర్ రే, రాంకీ సంస్థ సిఎమ్‌డీ నందకిషోర్, హడ్కో ఎండి వి. సురేష్, క్రెడై అధ్యక్షుడు జి. రామ్ రెడ్డి, ఏఎస్‌బీఎల్ సీఈఓ అజితేష్, సిబిఆర్ఈ ప్రతినిధి ప్రీతం మెహెరా తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ హస్తకళా అవార్డుల ప్రదానోత్సవం

**శిల్పుల కృషిని ప్రశంసించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

**2023, 2024 హస్తకళా పురస్కారాల పంపిణీ**

**భారతీయ హస్తకళలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు**

**ఓడీఓపీ, జిఐ ట్యాగ్‌ల ప్రాధాన్యాన్ని రాష్ట్రపతి వివరణ**



**న్యూఢిల్లీ, డిసెంబర్ 9**
2023, 2024 సంవత్సరాలకు గాను జాతీయ హస్తకళా పురస్కారాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజెంట్ చేశారు. భారతీయ శిల్పకారులు తమ జ్ఞానం, నైపుణ్యం, సమర్పణతో హస్తకళా రంగానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని ఆమె అభినందించారు. దేశీయ హస్తకళా ఉత్పత్తులు నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయని రాష్ట్రపతి పేర్కొన్నారు.శిల్పుల సంకల్పబలం, శ్రమ, తరతరాలుగా వస్తున్న సంప్రదాయ జ్ఞానం భారత హస్తకళలను ప్రత్యేకతతో నిలబెట్టాయని ఆమె అన్నారు. ప్రాదేశిక హస్తకళా ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు రావడంలో భౌగోళిక గుర్తింపు (జిఐ) ట్యాగ్, ఓ డిస్ట్రిక్ట్%--%ఓన్ ప్రొడక్ట్ (ఓడీఓపీ) వంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని రాష్ట్రపతి పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న శిల్పులు తమ కళను కాపాడుతూ, అభివ ృద్ధి చేసుకుంటూ కొనసాగటం ఎంతో గర్వకారణమని ముర్ము తెలిపారు. ఆధునిక మార్కెట్ల అవసరాలను అనుసరించి హస్తకళలను అభివ ృద్ధి చేయడానికి కేంద్రం పలు ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టిందని కూడా ఆమె గుర్తుచేశారు. ఈ కార్యక్రమం సందరరేగా పురస్కార గ్రహీతల ఉత్పత్తులు, సంప్రదాయ కళా శైలులు, వారి స ృజనాత్మకతను కూడా రాష్ట్రపతి ప్రత్యేకంగా ప్రశంసించారు.

# కల్వకుర్తిలో లంచం దందా బహిర్గతం...

**ఉప ఇంజనీరు ఏసీబీ కి పట్టుబాటు**

**ట్రాన్స్‌ఫార్మర్ పని నిమిత్తం లంచం డిమాండ్**

**రూ.15 వేలు స్వీకరిస్తూ రెడ్‌హ్యాండెడ్‌గా అరెస్ట్**

**ఫిర్యాదుదారుల వివరాలు గోప్యమని ఏసీబీ హామీ**




**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 9**
కల్వకుర్తి ఉపవిభాగానికి చెందిన విద్యుత్ శాఖ ఉప ఇంజనీరు యెద్దుల వెంకటేశ్వర్లు లంచం స్వీకరిస్తూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. ఫిర్యాదుదారుని ఇంటి వద్ద ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేయడం, అతని పేరుతో విద్యుత్ మీటర్ మంజూరు చేయడం కోసం రూ.20 వేలు డిమాండ్ చేసిన ఆయన, అందులో రూ.15 వేలు తీసుకుంటున్న సమయంలో ఏసీబీ దాడి చేసి పట్టుకుంది. వెల్దండ విభాగానికి ఇన్‌చార్జిగా పనిచేస్తున్న ఈ ఉప ఇంజనీరు ప్రజాసేవ పేరుతో లంచం వసూళ్లకు పాల్పడడం ప్రాంతంలో తీవ్ర చర్చకు దారితీసింది. ఏసీబీ అధికారులు ఆధారాలతో కేసు నమోదు చేసి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. లంచం కోరే ఏ ప్రభుత్వ ఉద్యోగిపై అయినా వెంటనే ఫిర్యాదు చేయాలని ఏసీబీ విజ్ఞప్తి చేసింది. ఇందుకోసం టోల్ ఫ్రీ 1064, వాట్సాప్ 9440446106, అలాగే శాఖ అధికారిక వేదికల ద్వారా సమాచారాన్ని అందించవచ్చని తెలిపింది. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయని ఏసీబీ భరోసా ఇచ్చింది. అవినీతిని నిర్మూలించే పోరులో ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని శాఖ పేర్కొంది.

# ఇండిగో సేవల అంతరాయంపై సివిల్ ఏవియేషన్ శాఖ అప్రమత్తం

**- ఎయిర్‌పోర్టుల్లో వ్యవస్థల పర్యవేక్షణ కఠినతరం - ప్రయాణికుల సేవలు ప్రధాన లక్ష్యం**

**- అత్యవసర పరిస్థితులలో మంత్రిత్వ శాఖ రియల్‌టైమ్ మానిటరింగ్**

**- ప్రముఖ అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం**

**- ఎయిర్‌పోర్టులకు సీనియర్ అధికారుల పర్యటన - లోపాలకు వెంటనే పరిష్కారం**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 9**
ఇండిగో కార్యకలాపాల్లో ఏర్పడ్డ తీవ్ర అంతరాయం దేశవ్యాప్తంగా ప్రయాణికుల రవాణా వ్యవస్థను ప్రభావితం చేస్తుండడంతో, సివిల్ ఏవియేషన్ మంత్రిత్వ శాఖ మరియు ఇప్పటికే డిసెంబర్ 3 నుండి అన్ని విమానాశ్రయాలను రియల్‌టైమ్‌లో పర్యవేక్షిస్తున్నాయి. అసాధారణ పరిస్థితులను ద ృష్టిలో ఉంచుకుని, ఎయిర్‌పోర్టు కార్యకలాపాలు, విమాన షెడ్యూళ్లు, ప్రయాణికుల కదలికలపై నిమిషానికొకసారి నివేదికలు సేకరించబడుతున్నాయి.
ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలనే నిర?యంతో ఈ పర్యవేక్షణ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో అన్ని ఉన్నతాధికారులతో కూడిన ఒక కీలక సమీక్ష సమావేశం నేడు నిర్వహించబడింది. పరిస్థితులపై సమగ్ర విశ్లేషణ జరిపిన ఈ సమావేశంలో, ఇండిగో సేవల అంతరాయం వల్ల ఏర్పడిన ప్రభావం, రద్దు/విలంబాల వివరాలు, ప్రయాణికుల కోసం అందించాల్సిన అత్యవసర సేవలపై చర్చ జరిగింది. ప్రస్తుత పరిస్థితులు కేవలం ఒక ఎయిర్‌లైన్ సమస్యకు పరిమితం కాకుండా, మొత్తం విమానయాన వ్యవస్థపై ఒత్తిడి పెడుతున్నాయని మంత్రిత్వ శాఖ అంచనా వేసింది.ప్రయాణికుల సేవలను ప్రాధాన్యతగా తీసుకుంటూ, మంత్రిత్వ శాఖలోని అన్ని సీనియర్ అధికారులకు దేశవ్యాప్తంగా ఉన్న ఎయిర్‌పోర్టులను వెంటనే సందర్శించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఎయిర్‌లైన్ కార్యకలాపాల పర్యవేక్షణతో పాటు, ప్రయాణికులకు అందుబాటులో ఉన్న సహాయక కేంద్రాలు, వసతి, భోజనం, ప్రత్యేక అవసరాలున్న ప్రయాణికులకు లభిస్తున్న సౌకర్యాలు వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించాలని సూచించారు. ఎయిర్‌పోర్టుల్లో ఎదురవుతున్న సమస్యలను, అలాగే ప్రయాణికుల నుంచి వచ్చే అభిప్రాయాలను స్థానికంగా నమోదు చేసి, వెంటనే పరిష్కరించాలనీ స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు.ఇండిగో కార్యకలాపాల్లోని అంతరాయం దేశీయ విమాన ప్రయాణ వ్యవస్థపై విస్త ృత ప్రభావం చూపుతున్న తరుణంలో, కేంద్రం నుంచి వస్తున్న ఈ పర్యవేక్షణ చర్యలు ప్రయాణికుల ఒత్తిడిని తగ్గించడంలో కీలకమైనవి. రంగంలో సమన్వయం పెరగడంతో పరిస్థితి త్వరలో సాధారణ స్థితికి చేరుతుందనే నమ్మకం అధికార వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# ప్రజా సేవకు అంకితం

**ఇస్కిల్ల సర్పంచ్ అభ్యర్థి పైళ్ళ చందన వెంకటరెడ్డి**



**యాదాద్రి జిల్లా:రామన్నపేట, తొవ్వ ప్రతినిధి:డిసెంబర్ 9**
స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ తరపున ఇస్కిల్ల సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పైళ్ళ చందన వెంకటరెడ్డి బ్యాట్ గుర్తుకు ఓటేయాలని విస్త ృతంగా ప్రచారం నిర్వహించారు. మంగళవారం నాడు పార్టీ కార్యకర్తలతో కలిసి 4,5,6 వార్డులలో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. తనను ఆశీర్వదించి గ్రామ ప్రజలు ఒకసారి సర్పంచ్గా అవకాశం కల్పించాలని కోరారు. తాను ఎన్నికైతే, ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సేవకురాలిగా ఇస్కిల్ల గ్రామ ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు.

# రైజింగ్ తెలంగాణ రోడ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌తో రాష్ట్ర అభివృద్ధికి నూతన దిశ: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

- రోడ్లు-రైల్వే-వైమానిక రంగాల సమగ్ర పురోగతి
- రెండు దశాబ్దాలకు మార్గదర్శకంగా రోడ్ సెక్టర్ పాలసీ
- 2047 నాటికి దక్షిణ భారత ఆర్థిక కేంద్రంగా తెలంగాణ లక్ష్యం

హైదరాబాద్, డిసెంబర్ 9
తెలంగాణలో సమగ్ర అభివ ృద్ధి కోసం రోడ్లు, రైల్వే, విమాన, విద్యుత్, ఆరోగ్యం, డిజిటల్, లోజిస్టిక్స్ రంగాలను ఒకే దారిలో ముందుకు తీసుకెళ్లడం ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రూపొందుతున్న 2047 దిశా పత్రం రాష్ట్ర మౌలిక వసతుల రంగంలో విప్లవాత్మక మార్పులకు నాందిపలుకుతుందని ఆయన అన్నారు. అభివ ృద్ధి వేగం పెంచాలంటే కనెక్టివిటీ విస్తరణ ప్రధానం అన్న ద ృష్టితో ప్రభుత్వం కొత్త విధానాన్ని ప్రకటించిందని వివరించారు. రాష్ట్ర తొలి రోడ్ సెక్టర్ పాలసీ రెండు దశాబ్దాల పాటు అమలు చేయనున్న రైజింగ్ తెలంగాణ రోడ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌కు పునాది వేస్తోందని మంత్రి పేర్కొన్నారు.



పట్టణాలు, గ్రామాలు, పరిశ్రమలు, విద్యా కేంద్రాలు ఇవన్నీ సమతుల్యంగా అభివ ృద్ధి చెందేందుకు సక్రమ మౌలిక వసతుల ప్రణాళిక అవసరమైందని, ఈ కొత్త విధానం ఆ అవసరాన్ని తీర్చగలదని ఆయన అభిప్రాయపడ్డారు. కోసం రాష్ట్రం చేపట్టిన దీరెకాలిక ప్రయత్నాలలో ఇది అత్యంత ముఖ్యమని ఆయన చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్, ?11,399 కోట్ల హామ్ రహదారులు, ?20,000 కోట్ల హరిత వేగ రహదారులు, రెండు తెలుగు రాజధానులను శ్రీశైలంతో కలిపే గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ మార్గం వంటి ప్రాజెక్టులు తెలంగాణ కనెక్టివిటీ రూపాన్ని పూర్తిగా మార్చనున్నాయని మంత్రి వెల్లడి చేశారు. అదనంగా అత్యాధునిక డ్రై పోర్టు, హై-స్పీడ్ రైలు, బుల్లెట్ రైలు కారిడార్లు, ఆధునిక విమాన మౌలిక వసతులు, వైద్య రంగం అభివ ృద్ధి రాష్ట్రాన్ని భూభాగానికి పరిమితమైన స్థితి నుంచి ఆర్థిక శక్తి కేంద్రంగా తీసుకెళ్లనున్నాయని ఆయన తెలిపారు. 2047 దిశలో తెలంగాణ పురోగమనం ఇప్పటికే ప్రారంభమైందని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. మౌలిక వసతులు వేగంగా అభివ ృద్ధి చెందితే పరిశ్రమలు, వ్యవసాయం, వాణిజ్యం, సేవలు నూతన ప్రేరణ లభిస్తుందని తెలిపారు. రోడ్ల విస్తరణతో ప్రతి కుటుంబ ఆర్థిక పురోగతికి అవకాశాలు విస్తరించనున్నాయని, దక్షిణ భారత దేశంలో తెలంగాణను ప్రధాన ఆర్థిక కేంద్రంగా నిలబెట్టే ప్రయాణంలో రోడ్ సెక్టర్ పాలసీ కీలక పాత్ర పోషించనుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.

# ఉద్యోగులకు కన్నీళ్లు తెప్పిస్తున్న కూటమి పాలన, అందని నెల జీతం

**ఆర్థిక ఇబ్బందుల్లో ఉద్యోగులు, పండుగ వేళ కష్టాలు**

**వైసీపీ గిరిజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్ ధ్వజం**

**అల్లూరి జిల్లా, చింతపల్లి ప్రతినిధి, డిసెంబర్ 9:** ప్రతినెలా ఒకటవ తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించడంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) గిరిజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జీతాల చెల్లింపులో జరుగుతున్న జాప్యం కారణంగా ఉద్యోగుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు, సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడిన సుధాకర్, గత వైయస్సార్సీపీ ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో ఉద్యోగులకు జీతాల విషయంలో ఎప్పుడూ ఇబ్బంది పెట్టలేదని గుర్తు చేశారు. అయితే, ప్రస్తుత పరిస్థితి భిన్నంగా ఉండటం వల్ల, ఉద్యోగుల నెలవారీ ఆర్థిక నిర్వహణ పూర్తిగా దెబ్బతిందని అన్నారు. అనేకమంది ఉద్యోగులు గ ృహ నిర్మాణం లేదా ఇతర అత్యవసరాల కోసం తీసుకున్న వ్యక్తిగత, గ ృహ రుణాల వాయిదాలను సకాలంలో చెల్లించలేని దుస్థితి ఏర్పడింది. దీనివల్ల బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల నుంచి జరిమానాలు ఎదుర్కొంటూ, క్రెడిట్ స్కోరు దెబ్బతినే ప్రమాదంలో పడ్డారు. అంతేకాకుండా జీతాలు ఆలస్యం కావడంతో ఇల్లు అద్దె, పిల్లల స్కూలు ఫీజులు, నిత్యావసర సరుకుల కొనుగోలు వంటి నెలవారీ వ్యక్తిగత ఖర్చుల కోసం ప్రైవేటు వ్యక్తుల వద్ద అధిక వడ్డీకి అప్పులు చేయాల్సి వస్తోందని తెలిపారు. అల్లూరి జిల్లా ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖలో ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులకు సంబంధించి ఇప్పటివరకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని సుధాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే దినసరి, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు గత రెండు మూడు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం వారి కుటుంబాలను అప్పుల ఊబిలోకి నెట్టివేస్తోందని అన్నారు. డిసెంబర్, జనవరి నెలలలో క్రిస్మస్, సంక్రాంతి వంటి పెద్ద పండుగలు ఉన్న నేపథ్యంలో, ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించాలనే ఆలోచన కూడా కూటమి ప్రభుత్వానికి లేకపోవడం దురద ృష్టకరమని ఆయన విమర్శించారు. రెండు లక్షల 37 వేల కోట్లు



అప్పులు తెచ్చినా సంక్షేమ పథకాలు సక్రమంగా ఇవ్వకపోగా, కనీసం ఉద్యోగుల జీతాలు కూడా ఇవ్వలేని అసమర్థ పాలన రాష్ట్రంలో జరుగుతోందని ఆయన ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. తక్షణమే ఉద్యోగులందరికీ జీతాలు చెల్లించి, ఆర్థిక ఇబ్బందుల నుంచి ఉపశమనం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అవినీతి నిర్మూలనకు సామూహిక కట్టుబాటు అవసరం

**ఖమ్మంలో అవినీతి నిరోధక వారోత్సవ ర్యాలీ**

- జిల్లా జడ్జి రాజగోపాల్ ఆధ్వర్యంలో అవినీతికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన
- టోల్‌ఫ్రీ '1064'ఫిర్యాదుదారుల వివరాలు గోప్యం
- అవినీతి నిరోధక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు



ఖమ్మం, డిసెంబర్ 9
అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం సందర్భంగా అవినీతి నిర్మూలనపై ప్రజల్లో అవగాహన పెంపు కోసం ఖమ్మం పట్టణంలో విస్త ృత కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 3 నుంచి 9 వరకు అవినీతి నిరోధక వారోత్సవాన్ని పాటిస్తున్న తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో, ఖమ్మం జిల్లా జడ్జి జి. రాజగోపాల్ నేత ృత్వంలో ర్యాలీ జరిగింది. న్యాయ అధికారు లతో పాటు 'అనిశా' బృంద సభ్యులు మరియు ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ కాలేజీలు, పాఠశాలల ఉపాధ్యాయులు, లెక్చరర్లు, విద్యార్థులు కూడా ర్యాలీలో భాగమ య్యారు. పట్టణంలో అవినీతి వ్యతిరేక నినాదాలు, టోల్‌ఫ్రీ 1064 నెంబర్ ఉన్న బ్యానర్లతో ఈ ర్యాలీ నిర్వహించబడింది. ఈ నెంబర్ ద్వారా లంచం డిమాండ్ చేసే ఘటనలను తక్షణమే ఫిర్యాదు చేయవచ్చని అధికారులు ప్రజలకు సూచించారు. "ఎవరైనా లంచం అడిగితే వెంటనే 1064 కు కాల్ చేయండి, ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి" అని జిల్లా జడ్జి ప్రజలకు స్పష్టం చేశారు. అవినీతి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపుని చ్చారు. అవినీతి నిరోధక వారోత్సవం సందర్భంగా జిల్లాలో వివిధ అవగాహన కార్యక్రమాలు, చర్చావేదికలు, మానవ శ్రేణులు కూడా నిర్వహించబోతున్నట్లు అధికారులు తెలిపారు. పౌరులు చురుకైన భాగస్వామ్యంతో అవినీతి నిర్మూలన సాధ్యమ వుతుందని, యువత ఈ ఉద్యమంలో ముందుండాలని కోరారు.

## నగరి వద్ద రోడ్డు ప్రమాదం

**రెండు కార్లు ఢీకొని ముగ్గురు మృతి**

**ఇద్దరు తిరుచానూరు పోటు కార్మికులుగా గుర్తింపు**

**తిరుపతి,డిసెంబర్9:** రాష్ట్రంలో వరుసగా రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ప్రమాదాల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రమాదాల్లో తమ వారిని కోల్పోయి.. కుటుంబ సభ్యులు కన్నీరుము న్నీరుగా విలిపిస్తున్న పరిస్థితి. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకున్నప్పటికీ కూడా అతివేగం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వంటివి ప్రమాదాలకు కారణా లుగా నిలుస్తున్నాయి. తాజాగా తిరుపతిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు ప్రాణాలు కోల్పో యారు. మంగళవారం ఉదయం తిరుపతిలోని నగరి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం జరిగింది.

రెండు కార్లు పరస్పరం ఢీకొన్న ఘటనలో ముగ్గురు మృతి చెందారు. వీరిలో ఇద్దరు తిరుచానూరు అమ్మవారి ఆలయ పోటు వర్కర్లుగా గుర్తించారు. కార్మికులు ఇద్దరు తిరుపతి నుంచి తిరుత్తనికి కారులో వెళుతున్నారు. ఈ క్రమంలో నగరి మం డలం తడుకుపేట వద్ద ఎదురుగా వస్తున్న కారు బలంగా ఢీకొట్టింది. దీంతో ఆ ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. అలాగే మరో కారు డ్రైవర్ కూడా సంఘటనా స్థలంలోనే చనిపోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. అలాగే ముగ్గురు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు పోటు కార్మికుల మృతి.. తిరుచానూరులో ఉన్న మిగిలిన పోటు కార్మికుల్లో విషాదాన్ని నింపింది.

## ఆటో డ్రైవర్ల సమస్యలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్

- తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్
- కాంగ్రెస్ హామీలు అమలు కాలేదని విమర్శ
- ఖైరతాబాద్ ఆర్టీఏ ఎదుట ఆటో జేఏసీ నిరసన
- ప్రభుత్వం స్పందించే వరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరిక

హైదరాబాద్, డిసెంబర్ 9
ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని తెలంగాణ జాగ ృతి వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్ డిమాండ్ చేశారు. ఆటో జేఏసీ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయం ఎదుట జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్లకు ఏటా రూ. 12 వేలు అందిస్తామని ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ వర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.
ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నప్పటికీ ప్రభుత్వం కనికరం లేకుండా వ్యవహరిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "ఆత్మహత్యలు చేసుకునే స్థితికి చేరినా, వారి సమస్యలపై ఒకసారి కూడా మంత్రి వర్గంలో చర్చ జరగడం లేదంటే ఎంతటి నిర్లక్ష్యమో స్పష్టమవుతుంది" అని రూప్ సింగ్ అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఆటో యూనియన్లు ఎన్నిసార్లు నిరసనలు వ్యక్తం చేసినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు.
ఆటోమీద ఆధారపడే వేల కుటుంబాల భవిష్యత్తు సంక్షోభంలో ఉందని, ప్రభుత్వం హామీలు అమలు చేయకపోతే ప్రజల నమ్మకాన్ని కోల్పోతుందని రూప్ సింగ్ స్పష్టం చేశారు. వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, అవసరమైతే జాగ ృతి తరఫున రాష్ట్రవ్యాప్తంగా నిరంతర పోరాటాలు చేపడతామని ఆయన హెచ్చరి ంచారు.
ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నది ఆటో డ్రైవర్ల ఆకాంక్షగా నిలుస్తున్న తరుణంలో, ఈ నిరసన రాష్ట్ర రాజకీయాల్లో మరో చర్చకు దారితీసింది.

## విద్యార్థి ఉద్యమకారుడు గడ్డం నాగార్జున గెలుపు తథ్యం

**కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి గడ్డం నాగార్జున**



**కేసముద్రం,డిసెంబర్ 9 తొవ్వ:** ఒక బీసీ బిడ్డగా, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడిగా, విద్యార్థి ఉద్యమ కారుడిగా, సంఘసేవకర్తగా,అనేక కార్యక్రమాలు చేసి ,ప్రజల మన్నలను పొంది వార్ వన్ సైడ్ చేయబోతున్నానని అన్నారు కాట్రపల్లి సర్పంచ్ బరిలో ఉన్న స్వతంత్ర అభ్యర్థి గడ్డం నాగార్జున. రాజకీయాలను అడ్డుపెట్టుకొని ,సొమ్ము చేసుకునే ప్రస్తుత రోజుల్లో.. నిస్వార్థంగా సేవలు చేస్తూ ,ఎటువంటి కష్టం వచ్చినా..ప్రజలకు, విద్యార్థులకు,అండగా నిలుస్తూ ..అన్నా అంటే నేనున్నా అంటూ బాసటగా నిలుస్తున్న ,నాగార్జున అను నాకు పెద్ద ఎత్తున మద్దతు పలికి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆశా భావం వ్యక్తం చేస్తున్నానని అన్నారు.ఇప్పటికే గడ్డం నాగార్జున విజయం ఖాయమని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఒక చదువుకున్న వ్యక్తిగా ,సమస్యల పట్ల అవగాహన, పేదలకు అండగా ఉండాలని ద ృఢ సంకల్పంతో సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలని అవగాహన ఉన్న వ్యక్తిగా ..గ్రామానికి ప్రథమ పౌరుడు గా నాగార్జున అర్హుడని గ్రామస్తుల అభిప్రాయం.ఇప్పటికే గ్రామంలో నవతరం రావాలని కోరుకుంటున్న శుభ పరిణామములో, నాగార్జున నామినేషన్ అందర్నీ ఆనందానికి గురిచేసింది.ఇలాంటి దమ్మున్న లీడర్ ప్రజల్లో ఉంటే ఎటువంటి సమస్య అయినా త్వరగా పూర్తవుతుందని.. ప్రజలు చర్చించు కుంటున్నారు ఓటు వేసే ప్రక్రియ మాత్రమే బాకీ ఉంది.11 వ తారీకు నాగర్జునకు ప్రతి ఒక్కరూ ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ,గ్రామంలో గత 20 సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న పనులు చేపిస్తాడని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యల మీద అవగాహన లేని,ఏ రోజు కూడా ప్రజల మధ్య తిరగని,కేవలం వారి వ్యక్తిగత స్వార్థం కోసం,డబ్బు లాభాపేక్ష కోసం,సమాజంలో పేరు కోసం వస్తున్న దొంగలను నమ్మరని గ్రామంలో చర్చించుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా ప్రజల మద్దతుతో బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గడ్డం నాగార్జున మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చర్చించుకుని మన కాట్రపల్లి ముద్దుబిడ్డ ,రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పుతున్నందున సంతోషిస్తూ నా గుర్తు కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## వెల్లంకిలో సర్పంచ్ అభ్యర్థి ఇడెం రాధా శ్రీనివాస్ విస్తృత ప్రచారం



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: డిసెంబర్ 9**
రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి మద్దతుతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఇడెం రాధా శ్రీనివాస్ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి తో కలిసి 4,5,6 వార్డులలో విస్త ృత ప్రచారం చేశారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి అభివ ృద్ధికి పాటుపడాలని తెలిపారు.

# ఆశతో కాదు అభివృద్ధి చేసే ఆశయంతో వచ్చిన నన్ను ఆశీర్వదించండి

**బిర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మాంకాల భాస్కర్**

**కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి మీ మాంకాల భాస్కర్**

**కాంగ్రెస్, సిపిఐ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు**



**కేసముద్రం డిసెంబర్ 9, తొవ్వ:** కోరుకొండ పల్లి గ్రామంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ రెడ్డి,సిపిఐ మాజీ కార్యదర్శి మాంకాల శ్రీరాములు లు గ్రామ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరినారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్ర అభివ ృద్ధి రాష్ట్ర ప్రగతి మహబూబాబాద్ జిల్లాలో మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ నాయకత్వంలో మహబూబాబాద్ నియోజకవర్గం ఎంతో అభివ ృద్ధి చెందిందని, అట్టి అభివ ృద్ధి ఈరోజు కాంగ్రెస్ పార్టీలో ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రగతి కుంటు పడిందని మరల వచ్చేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమే అని ఇప్పుడు స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని రేపు రాబోయే ప్రభుత్వానికి స్వాగతం పలుకు దామని గ్రామా భివ ృద్ధి ప్రజా సంక్షేమం పై ద ృష్టి సారించి స్థానిక సర్పంచ్ అభ్యర్థిగా నిలబడ్డ మంకాల భాస్కర్ తన కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, గ్రామాభివ ృద్ధి తో పాటు ప్రజల కు సేవ చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ నజీర్ అహ్మద్,మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్ ,సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి,టౌన్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, ప్రచార కార్యదర్శి భానోత్ వెంకన్న, కోరుకొండపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు బీరం రామ్మోహన్ రెడ్డి, మాజీ సర్పంచి బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు పనికిర కొమర మల్లు,ఉప్పల్ రెడ్డి యాకమల్లు, గుజ్జునూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసిసి అగ్రనేత్రి సోనియా గాంధీ జన్మదినం..

**నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల శుభదినం**

**మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు**

**ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు**



**తోవ్వ, నెల్లికుదురు, డిసెంబర్ 09** నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదినం తెలంగాణ రాష్ట్ర ప్రజల శుభదినము అని మాజీ జెడ్పిటిసి సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నేత హెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ కూడలిలో నెల్లికుదురు పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ అభ్యర్థి పులి వెంకన్న, పట్టణ అధ్యక్షులు రత్నపురం యాకయ్య లతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఊపిరిగా ప్రజా సేవే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సోనియాగాంధీ ది అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అయిన రాష్ట్ర ఏర్పాటు సోనియాగాంధీ వల్లే అయింది అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఆమె చేసిన సహాసోపేత నిర?యం వల్లే సాధ్యమైందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు. ప్రజా జీవితంలో ప్రాణాలు సైతం పణంగా పెట్టిన కుటుంబం గాంధీ కుటుంబం అన్నారు. అలాంటి త్యాగనిరతి కలిగిన సోనియాగాంధీకి తెలంగాణ రాష్ట్ర ప్రజలు రుణపడి ఉన్నారన్నారు. అంతేకాకుండా సర్పంచ్ ఎన్నికల్లో ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వ్యక్తులకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి వరి పల్లి పూర?చందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్ది రాజేష్ పటేల్, నాయకులు మాజీ మార్కెట్ డైరెక్టర్ పులి నరసయ్య, నాయిని వెంకట్రాంరెడ్డి, పులి శ్రీను, చట్ల యాకయ్య, గొట్టిముక్కుల నరేందర్ రెడ్డి, మంచాల వెంకన్న, డాక్టర్ వెంకటేశ్వర్లు, హెచ్ అలివేలు, రవి, మహిళలు, యువకులు తదితరులు ఉన్నారు.

# గ్రామానికి సేవ చేసే అవకాశం కల్పించండి

**టిఆర్ఎస్,బిజెపి బలపరిచిన ఇండిపెండెంట్ అభ్యర్థి అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి**




**యాదాద్రి జిల్లా:రామన్నపేట, తొవ్వ ప్రతినిధి:డిసెంబర్ 9** ఒక్కసారి అవకాశం ఇచ్చి గ్రామానికి సేవ చేసే అవకాశం కల్పించి గ్రామ సర్పంచ్ గా గెలిపించాలని బిజెపి,బీఆర్ఎస్ బలపరిచిన ఇండిపెండెంట్ అభ్యర్థి అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం గ్రామంలో ఇంటింటికి ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. ఈనెల 14న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో తనకు ఓటు వేసి భారీ మెజారితే గెలిపించాలని ఓటర్లను కోరారు. గ్రామంలో ఏ సమస్య వచ్చిన వాటి పరిష్కారం కోసం క ృషి చేస్తానన్నారు. గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేస్తానని, సేవ చేసే అవకాశాన్ని తన కల్పించాలని ప్రజలకు విన్నపించారు. గ్రామంలోని యువతకు అండగా ఉంటానని పేర్కొన్నారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి తనను భారీ మెజార్టీతో గెలిపించినట్లయితే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేస్తానన్నారు. మీ గ్రామ బిడ్డగా సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పున్న వెంకటేష్, ఏళ్ల సంజీవ రెడ్డి, రాపోలు స్వామి, గంజి శ్రీనివాస్, పున్న దశరత, రాపోలు విశ్వనాధం, అప్పం వెంకటేష్, పగుడాల లక్ష్మి, సింగం నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# నెల్లికుదురు, నైనాల, మదనతుర్తి గ్రామాల్లో ఎమ్మెల్సీ, మాజీ ఎంపీల విస్తృత ప్రచారం



**తోవ్వ, నెల్లికుదురు, డిసెంబర్ 09** సర్పంచ్ ఎన్నికల ప్రచారం ముగింపు రోజైన మంగళవారం ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్ రావు ,మాజీ ఎంపీ బారాస జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత లు మండలంలోని నైనాల, నెల్లికుదురు, మదనతుర్తి గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోరుతూ వారికి కేటాయించిన గుర్తులను చూపుతూ గడప గడప తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించే స్థితిలో లేదన్నారు. ప్రజల కోసం పరితపించే టిఆర్ఎస్ అభ్యర్థులను గ్రామాల్లో సర్పంచులుగా గెలిపిస్తే అభివ ృద్ధి అగ్ర భాగాన ఉంటుందన్నారు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన నేతలనే అభ్యర్థులుగా నిలిపామని వారు అభివ ృద్ధి లక్ష్యంగా పనిచేస్తారని ప్రజలకు భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గ్రామాలను అద్వాన్న స్థితిలోకి నెట్టింది అన్నారు. ఇప్పటికైనా ప్రజలు మేల్కొని టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో మండల అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి వేన్నాకుల శ్రీనివాస్, నెల్లికుదురు సర్పంచ్ అభ్యర్థి పులి రామచంద్రు, నైనాల సర్పంచ్ అభ్యర్థి యసం సంధ్యా రమేష్, వడ్లకొండ రాధ యాకయ్య, నెల్లికుదురు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఆదిరెడ్డి, వరిపల్లి వెంకటేశ్, మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్, తదితరులు ఉన్నారు.

# ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకోవాలి..



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి :డిసెంబర్ 9** గ్రామపంచాయతి ఎన్నికల్లో రెండవ విడత పోలింగ్ జరిగే 5 మండలాల్లో పోలింగ్ విధుల్లో పాల్గొనే ఆర్వోలు, ఏ ఆర్వోలు, పి ఓ లు, ఓ పి ఓ లు,జోనల్ ఆఫీసర్ లు, పోలీస్ సిబ్బంది మరియు ఇతర ఎలక్షన్ విధులు కేటాయించిన సిబ్బంది తమ ఓటు ( పోస్టర్ బ్యాలెట్) హక్కును సిబ్బంది ఈనెల09 వ తేదీన మరియు 10 తేదీన రెండు రోజులు తమ ఓటు ఉన్న గ్రామ పంచాయతీ కి సమబంధించిన మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో తమ ఫారం-14 ( పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు ) ని నింపి , ఎన్నికల డ్యూటీ ఆర్డర్ కాపీ మరియు, ఎంప్లాయ్ ఐడి కార్డు జత చేసి ఓటు హక్కును వినియోగించుకోవాలి అని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబందించి రెండవ విడత లో ఎన్నికలు జరిగే 5 మండలాలు భువనగిరి, బీబీనగర్,పోచంపల్లి, వలిగొండ మరియు రామన్నపేట ల ఎంపీడీవోలు నమూనా పోలింగ్ కేంద్రాన్ని తయారు చేసుకొని సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ ఏర్పాట్లను అదనపు గ్రామీణ అభివ ృద్ధి అధికారి సురేష్ పరిశీలన చేశారు. ఎలక్షన్ డ్యూటీ పడిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించి ఓటు వేయాలని తెలిపారు.

# గ్రామ అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం

**బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బోడ వీరన్న**

**నన్ను ఆశీర్వదించి బ్యాట్ గుర్తుకు ఓటేసి**

**అత్యధిక మెజారిటీతో గెలిపించండి బోడ వీరన్న**



**కేసముద్రం,డిసెంబర్ 09,తొవ్వ:** కేసముద్రం మండలం లోని బోడ మంచ్యా తండ గ్రామ సర్పంచ్ బరిలో గ్రామ అభివ ృద్ధే ప్రధాన లక్ష్యంగా యువకుడు బోడ వీరన్న బిఆర్ఎస్ మద్దతుతో నామినేషన్ వేసి సర్పంచ్ గా పోటీ చేస్తున్నారు.తను ఈ సందర్భంగా మాట్లాడుతూ... నన్ను గెలిపిస్తే గ్రామానికి చేయాల్సిన అభివ ృద్ధితోపాటు, గ్రామంలో ఉన్న సమస్యలను తీర్చే దిశగా పనిచేస్తానని, ప్రజల సంక్షేమానికి ఎల్లవేళలా పాటుపడతానని, గ్రామానికి ఒక పాలేరుగా పనిచేస్తానని తెలుపుతూ తనను ఆశీర్వదించి తన బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరుకున్నారు.

## సర్పంచ్ గా ఆదరించి అవకాశం ఇస్తే.. అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తా

**నెల్లికుదురు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి పులి వెంకన్న**

**గ్రామంలో వార్డు సభ్యుల అభ్యర్థులతో కలిసి విస్తృత ప్రచారం**



**తొవ్వ, నెల్లికుదురు, డిసెంబర్ 09** నెల్లికుదురు సర్పంచ్ గా ప్రజలు అవకాశం కల్పిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాన్ని అభివ ృద్ధి చేస్తానని నెల్లికుదురు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పులి వెంకన్న ప్రజలను కోరారు. మంగళవారం మండల కేంద్రమైన నెల్లికుదురు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన పులి వెంకన్న స్థానిక సీనియర్ నేత మాజీ జెడ్పిటిసి హెచ్. వెంకటేశ్వర్లు తో పాటు స్థానిక నేతలతో కలిసి అంబేద్కర్ కూడలిలోని వివిధ షాపుల్లో తమ అమూల్యమైన ఓటును ఫుట్ బాల్ గుర్తుపై వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోగతంలో పేరుకుపోయిన సమస్యలన్నిటినీ పరిష్కరిస్తానని స్థానిక ఎంపీ ఎమ్మెల్యేల సహకారంతో గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతానని ప్రజలకు తెలిపారు. మూడు పర్యాయాలుగా ఓడిపోయానని అయినా మొక్కవోని ధైర్యంతో పోటీలో నిలిచానని తనపై నమ్మకంతో ఈసారి అవకాశం ఇస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు మహిళలు తదితరులున్నారు.

### లైంగిక వేధింపుల కేసులో ఇద్దరు ప్రొఫెసర్ల అరెస్ట్

తిరుపతి,డిసెంబర్9 తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో విద్యార్థినిపై లైంగిక వేధింపుల కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఒడిశాలోని బాధితురాలి ఇంటి వద్ద విచారణ చేపట్టిన తిరుపతి వెస్ట్ పోలీసులు,యువతి ఇచ్చిన వీడియో స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. ఈ విచారణలో పోలీసులు కీలక వివరాలను రాబట్టినట్టు సమాచారం. ప్రొఫెసర్ లక్ష్మణ్ కుమార్.. తనను పలుమార్లు లైంగికంగా వేధించారంటూ.. స్టేట్‌మెంట్‌లో కీలక విషయాలను బాధితురాలు వెల్లడించింది.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# రెవెన్యూ సేవలను మరింత సులభతరం

**రియల్‌టైమ్‌లో పట్టాదారు పాస్ పుస్తకాలు**

**ఆటో మ్యుటేషన్ జరగాల్సిందే**

**2027 డిసెంబర్ నాటికి భూముల రీసర్వే పూర్తి**

**రెవెన్యూ అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు**

**పాస్‌పోర్ట్ తరహా కార్యాలయాలను ఏర్పాటు చేస్తామన్న మంత్రి**



**అమరావతి,డిసెంబర్9:** రెవెన్యూ సేవలను మరింత సులభతరం చేయాలని ఆ శాఖ ఉన్నతాధి కారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రియల్‌టైమ్‌లో పట్టాదారు పాస్ పుస్తకాలు ఆటో మ్యుటేషన్ జరగాలని ఆయన పేర్కొన్నారు. 2027 డిసెంబర్ నాటికి భూముల రీసర్వే పూర్తి కావాలని ఆయన ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. మంగళ వారం సచివాలయంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తోపాటు ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. పట్టాదారు పాస్ పుస్తకం కోసం భూ యజమానులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని ఈ సందర్భంగా వారికి సూచించారు. రెవెన్యూ శాఖలో ఏడాదిలోగా పూర్తి ప్రక్షాళన జరగాలని వారికి తెలిపారు. ప్రతి నెలా రెవెన్యూ శాఖపై సమీక్ష నిర్వహిస్తానని వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో జీరో ఎర్రర్ రెవెన్యూ వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. వెబ్ ల్యాండ్‌లో ఏ మార్పు జరిగినా అది ఆన్‌లైన్‌లో శాశ్వతంగా నిక్షిప్తం అయ్యేలా వ్యవస్థను రూపొందిస్తు న్నామని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష అనంతరం మంత్రి అనగాని సత్య ప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ.. గత పాలకులు చేసిన పాపాల వల్లే రెవెన్యూ సమస్యలు కొనసాగు తున్నాయని మండిపడ్డారు. ఏడాదిన్నరగా వైసీపీ ప్రభుత్వ పాపాలు కడిగేందుకు కృషి చేస్తున్నందు వల్లే ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేక పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. దోచుకునేందుకు గత పాలకులు అస్తవ్యస్తం చేసిన విధానాలు ఇప్పుడిప్పుడే ఒక కొలిక్కి వస్తున్నాయని పేర్కొన్నారు. 7,600 గ్రామాల్లో పకడ్బందీగా రీ సర్వే పూర్తి చేశామని వివరించారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా పాస్‌పోర్ట్ కార్యాలయాల తరహాలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు తీసుకురావాలని సీఎం చంద్రబాబు సూచించారన్నారు. జాయింట్ కలెక్టర్లు లేని జిల్లాలకు వెంటనే వారిని నియమించాలని సీఎం ఆదేశించారని చెప్పారు. 26 జిల్లాల్లోనూ రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసమే జేసీలు పని చేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారన్నారు. భూ సమస్యలన్నింటికీ ఇకపై జాయింట్ కలెక్టర్లదే బాధ్యత అని మంత్రి అనగాని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. 'జీరో ఎర్రర్ రెవన్యూ వ్యవస్థ' ఏర్పాటు దిశగా ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోందని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సచివాలయంలో రెవెన్యూశాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించి.. కీలక సూచనలు చేసినట్లు తెలిపారు. స్టాంప్ రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ఈ ఏడాది రూ.10,169 కోట్ల ఆదాయం ఆర్జించడమే లక్ష్యమని సీఎం చెప్పారని మంత్రి తెలిపారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా పాస్‌పోర్టు కార్యాలయాల తరహాలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు తీసుకురావాలని సీఎం ఆదేశించారన్నారు. వెబ్ ల్యాండ్‌లో ఏ మార్పు జరిగినా.. అది ఆన్‌లైన్‌లో శాశ్వతంగా నిక్షిప్తమయ్యే వ్యవస్థ తీసుకొస్తున్నట్లు తెలిపారు. గత పాలకులు చేసిన తప్పుల వల్లే రెవెన్యూ సమస్యలు కొనసాగుతు న్నాయని విమర్శించారు. 'గత పాలకులు చేసిన అస్తవ్యస్తవిధానాలు ఇప్పుడిప్పుడే ఓ కొలిక్కి వస్తున్నాయి. మొత్తం 7,600 గ్రామాల్లో పకడ్బందీగా రీ సర్వే పూర్తి చేశాం. జేసీలు లేని జిల్లాలకు వెంటనే జేసీలను నియమించాలని సీఎం ఆదేశించారు. 26 జిల్లాల్లోనూ రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసమే జేసీలు పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు. భూ సమస్యలన్నింటికీ ఇక జేసీలదే బాధ్యత చెప్పారు' అని అనగాని వెల్లడించారు. 22ఏ, ఫ్రీ హోల్డ్ సమస్యలు పరిష్కారానికి చిత్తశుద్ధితో ఉన్నామని అనగాని పేర్కొన్నారు. భూ వివాద రహిత ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దేందుకు ప్రతి బుధవారం కలెక్టర్లు, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామన్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారంపై గురువారం మంత్రి వర్గ ఉపసంఘం భేటీకానున్నట్లు తెలిపారు.

# రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఊతం

**రెండో రోజు మొత్తం రూ.1,11,395 కోట్ల పెట్టుబడులు**

**సిఎం రేవంత్ సమక్షంలో పలు కంపెనీల ఒప్పందాలు**



**హైదరాబాద్,డిసెంబర్9:** తెలంగాణ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో ప్రతిష్ఠాత్మ కంగా నిర్వహిస్తున్న రైజింగ్ గ్లోబల్ సమిట్ రెండో రోజు భారీ పెట్టుబడులు సమకూ రాయి. వివిధ కంపెనీలు తమ పెట్టుబడులను ప్రకటించాయి. ఈ మేరకు సిఎం రేవంత్ సమక్షంలో పలు ఒప్పందాలు సాగాయి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశాలకు చెందిన వివిధ కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి. వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుస సమావేశాలతో సీఎం రేవంత్‌రెడ్డి బిజీ బిజీగా ఉన్నారు. ఆయన సమక్షంలో పలు కంపెనీలు ఎంవోయూలు కుదుర్చుకుంటున్నాయి. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డితో గోద్రెజ్ జెర్సీ సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ ఫిరోజ్ షా గోద్రెజ్, గ్రూప్ ప్రెసిడెంట్ రాకేశ్ స్వామి సమావేశమయ్యారు. హైదరాబాద్‌లో తమ సంస్థ విస్తరణపై ఫిరోజ్‌షా గోద్రెజ్ సీఎంతో చర్చించారు. పాలు, ఎఫ్‌ఎంసీజీ, రియల్‌ఎస్టేట్, ఆయిల్‌పామ్ విభాగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆ సంస్థ ఆసక్తి కనబరిచింది. మరోవైపు సుమధుర గ్రూప్, టీసీసీఐ తైవాన్ గ్రూప్ తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూలు కుదుర్చుకున్నాయి. రాష్ట్రం రూ.1000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ సంస్థ ముందుకొచ్చింది. కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్ (సీఆర్‌డీఎంవో) నిర్మాణానికి రూ. వెయ్యి కోట్లు పెట్టుబడి పెట్టనుంది. వచ్చే నాలుగేళ్లలో 200 మందికిపైగా ఉద్యోగాలు కల్పించనుంది. ఈ మేరకు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్‌డీ సెంటర్ కోసం ఫెర్టిస్ ఇండియాతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. రెండు దశల్లో ఫెర్టిస్ ఇండియా రూ.2 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. మరోవైపు ఫుడ్ అండ్ బేవరేజెస్ యూనిట్-2 విస్తరణకు కేజేఎస్ ఇండియా ఒప్పందం కుదుర్చుకుంది. ఫ్రీజ్- డ్రైడ్ కాఫీ ఎ÷-లాంట్ నిర్మాణానికి వింటేజ్ కాఫీ అండ్ బేవరేజెస్ ఒప్పందం కుదుర్చుంది. ఫుడ్ అండ్ ఎఫ్‌ఎంసీజీ తయారీ యూనిట్‌కు ఆర్‌సీపీఎల్, ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ మ్యానుఫాక్చరింగ్ సేవల విస్తరణకు కైన్స్ టెక్నాలజీ ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. రూ.9 వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు జేసీకే ఇన్‌ఫ్రా, మూడు దశల్లో రూ.2,500 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఆర్‌సీటీ ఎనర్జీ ఇండియా, 50 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ డేటా సెంటర్‌కు అక్వెలోన్ నెక్సస్, హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్ ఏర్పాటుకు ఏజీపీ గ్రూప్ ఒప్పందం కుదుర్చుకున్నాయి. రూ.70 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు ఏఐ-రెడీ డేటా పార్క్ ప్రకటించింది. రూ.2 వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్న అరబిందో ఫార్మా, పెప్టైడ్స్ తయారీ అండ్ ఆంకాలజీ సీడీఎంవో యూనిట్ పెట్టనున్న గ్రాన్యుల్స్ ఇండియా పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించాయి. ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు.. రాష్ట్రానికి పెట్టుబడుల వరద పారింది.. బ్యాక్‌టు బ్యాక్ మీటింగ్‌లు, వరుసగా మౌ సంతకాలతో రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్‌గా తీర్చిది ద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి పలు కంపెనీలతో చర్చలు జరిపారు. రెండో రోజు మొత్తం రూ.1,11,395 కోట్ల పెట్టుబడులు తెలంగాణకు రావడం రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఊతం కానుంది. ఈ పెట్టుబడులతో కొత్త సంస్థలు.. భారీ స్థాయిలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా రాబోతున్నాయి.. అయితే, పెట్టుబడుల సంఖ్య మరింత పెరగనుంది.

## భవానీ దీక్షలకు భారీగా ఏర్పాట్లు

**ఇంద్రకీలాద్రిని సందర్శించిన హోంమంత్రి**

విజయవాడ,డిసెంబర్9

విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీదుర్గమ్మను దర్శించుకు నేందుకు వచ్చే భవానీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. మంగళవారం ఇంద్రకీలాద్రిపై భవానీ దీక్షా విరమణల ఏర్పాట్లను దేవస్థానం ఉన్నతాదికారులతో కలిసి ఆమె పరిశీలించారు. అనంతరం హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. డిసెంబర్ 11వ తేదీన భవానీ భక్తుల దీక్ష విరమణ ప్రారంభమవు తుందన్నారు. ఇవి 15వ తేదీ వరకు జరుగుతాయని వివరించారు. ఏడాది దాదాపు 6 లక్షల మందికి పైగా భవానీలు వస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు. ఇంద్రకీలాద్రి కొండ చుట్టూ 9 కిలోమీటర్లు మేర గిరి ప్రదక్షిణ అనంతరం భవానీలు దుర్గమ్మ వారిని దర్శించుకుంటారని చెప్పారు. భవానీల రాక సందర్భంగా డిసెంబర్ 11 నుంచి 15వ తేదీ వరకు ఇంద్రకీలాద్రిపై వీఐపీ, వీవీఐపీ దర్శనాలు రద్దు చేసినట్లు వెల్లడించారు.

# జపాన్‌లో భారీ భూకంపం..

**రిక్టార్ స్కేల్‌పై 7.2 తీవ్రత నమోదు**

**భారీగా ఎగసిపడుతున్న రాకాసి అలలు**

**సునామీ హెచ్చరికలు జారీ!**



**హొక్కైడో,డిసెంబర్ 9 :** జపాన్ తీరంలో తీవ్ర భూకపం తలెత్తింది. భూకంపం తీవ్రత రిక్టార్ స్కేల్‌పై దాదాపు 7.2గా నమోదైంది. సముద్రం అలలు 10 అడుగుల మేర ఎగసిపడుతు న్నాయి. దీంతో అక్కడి ప్రభుత్వం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ఉత్తర జపాన్ అంతటా సునామీ హెచ్చరికలు జారీ చేయబడ్డాయి. జపాన్ తూర్పు తీరంలో సంభవించిన భారీ భూకంపం కారణంగా సునామీ హెచ్చరికలు జారీ చేశారు. స్థానిక కాలమానం ప్రకా రం రాత్రి 9.13 గంటల సమ యంలో ఈ భూకంపం సంభవిం చింది. ఇది 30 మైళ్ల కంటే ఎక్కువ లోతులో కేంద్రీక ృతమై ఉంది. దీంతో అక్కడి అధికారులు హొక్కైడో, అమోరి, ఇవాటే ప్రిఫె క్చర్ల పసిఫిక్ దీవులకు ముందస్తు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. అయితే యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే మాత్రం దీని తీవ్రత 7.6గా అంచనా వేస్తుంది. ఇది సాధారణంగా రాబోయే పెద్ద భూకంపాన్ని సూచించే సంకేతం. సాధారణంగా ఈ స్థాయి భూకంపాలు తలెత్తితే తీవ్రమైన నష్టాన్ని, గణనీయమైన విధ్వం సాన్ని, ప్రాణ నష్టాన్ని కలిగిస్తాయి. సునామీలు ఎంత వినాశ కరమైనవో జపాన్‌కు బాగా తెలుసు.

2011 టోహెూలో వచ్చిన భూకంపం, సునామీ విపత్తు చరిత్రలో అత్యంత దారు ణమైన విపత్తులలో ఒకటి. దీని వలన 375 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లింది. 20 వేల మంది మరణించినట్లు అంచనా. ఇది ఫుకుషిమా అణు ప్రమాదానికి సమానం. అంతర్జాతీయ అణు సంఘటన స్కేల్‌లో చెర్నోబిల్‌తో పాటు ఏడవ రేటింగ్ పొందిన ఏకైక సంఘటన ఇది. ఈ ప్రమాదం పరిణామాలు కనీసం 2051 వరకు కొనసాగుతాయని భావిస్తున్నారు.

# తెలంగాణలో చలి పంజా..

**గణనీయంగా పెరిగిన చలి తీవ్రత**

**సాధారణంకంటే కనిష్ట ఉష్ణోగతలు నమోదు**



హైదరాబాద్,డిసెంబర్9: తెలంగాణలో చలి తీవ్రత గణనీయంగా పెరిగింది. కనిష్ట ఉషోగ్రతలు సాధారణం కంటే 3-4 డిగ్రీలు తగ్గాయి. రానున్న నాలుగు రోజులు చలి మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో అత్యల్పంగా 7.2 డిగ్రీల ఉషో?గ్రత నమోదైంది.దాదాపు అన్ని జిల్లాల్లో కనిష‘ ఉషో?గ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల మేర తగ్గాయి. ముఖ్యంగా సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు దట్టమైన పొగమంచు కమ్ముకోవ డంతో రహదారులపై ద ృశ్యత తగ్గి, వాహనదారులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. నిర్మల్ జిల్లా పెంబి మండలం చింతగూడకు చెందిన 60 ఏళ్ల వ ృద్ధుడు గంగారెడ్డి చలి తీవ్రతకు బలవ్వడం ఈ పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. రానున్న రోజుల్లో చలి ప్రభావం మరింత ఎక్కువ అవుతుందని చెప్పారు. ముఖ్యంగా వచ్చే నాలుగు రోజులు (డిసెంబర్ 10, 11, 12, 13) చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలోనే అత్యల్ప కనిష‘ ఉషో?గ్రత సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 7.2 డిగ్రీ సెల్సియస్‌గా నమోదైంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి ప్రభావం అధికంగా ఉన్నప్పటికీ, దక్షిణ తెలంగాణలోని కొన్ని జిల్లాల్లోనూ చలిగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈనెల 16 వరకు చలిగాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుందని అంచనా వేశారు. ముఖ్యంగా జగిత్యాల, సంగారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, వికారాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సిద్ధిపేట, రంగారెడ్డి ఉన్నాయి.ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ నగరం లోనూ చలి తీవ్రత పెరగనుందని, ఇక్కడ కనిష్ట ఉషో?గ్రతలు 9 డిగ్రీల సెల్సియస్ నుంచి 12 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవు తాయని అంచనా వేస్తున్నారు. వ ృద్ధులు, పిల్లలు తప్పనిసరిగా వెచ్చటి దుస్తులు ధరించాలని, అత్యవసరమైతే తప్ప ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకు రాకుండా ఉండాలని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ప్రజలు చలి నుంచి రక్షణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వెచ్చటి దుస్తులు ధరించాలని, వేడి వేడి భోజనం చేయాలని తెలిపారు.

TGTEL/25/A0977
తొవ్వ స్వాగతం
సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

జనరల్ న్యూస్
బుధవారం,10-12-2025

# మా రోడ్డు బాగుచేయుండి మహాప్రభో.....

## అద్వానంగా వున్నా కంబాలపల్లి నుంచి గడ్డిగూడెం రోడ్డు ...

### ప్రభుత్వాలు మారుతున్న పట్టించుకోని ప్రజాప్రతినిధులు ,అధికారులు



తొవ్వ ,స్వాగతం ,డిసెంబర్ 09:

మా రోడ్డును బాగుచేయండి మహాప్రభో' అంటూ గడ్డిగూడెం నుంచి కంబాలపల్లి వెళ్లే గ్రామాల వాహనదారులు ప్రజలు వేడుకుంటున్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి కేవలం 8 కిలోమీటర్ల దూరంలో వున్నా అద్ది గుడెంగ్రామ పంచాయతీకి నిరంతరం పనులపై వెల్లాల్లంటే ప్రక్కనే వున్నా కంబాలపల్లి గ్రామానికి ఆశ్రయించాలి కానీ ఏండ్లుగడుస్తున్న ఆ రోడ్డుకు మోక్షం మాత్రం రావడం లేదు , వాహనదారులు , ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడేవారు ఈ రోడ్డు పై నుంచి వెల్లాల్లంటేమాత్రం



నరకం చూడాల్సిందే గత 10 ఏండ్ల బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఏనాడు ఆరోడ్డును బాగుచేయించాలనే ఆలోచన నాటి పాలకులు చేయలేదు నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ 2 ఏండ్ల పాలనా లోఈ రోడ్డు ప్రతిపాదన ఊసేలేదు ప్రస్తుతం రోడ్డు పూర్తిగా గుంతలమయమైంది. కంకరలేచి చిన్న వర్షానికే బురదగా మారి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సాహసం చేసి వాహనాలు నడిపినా స్కిడ్ అయి కిందపడి గాయపడుతున్నారు. సర్పంచ్ గ్రామా ప్రజలు ఎన్ని సార్లు అధికారులకు విన్నవించినా పంట్టించుకోవడం లేదు. వానకాలంలో ప్ర జలు రాకపోకలకు సాగించలేక వేరేచోటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. అత్యవసర పరిస్థితి ఉంటేగానీ వాహనంపై ఊరినుంచి బయటకు వెళ్లడంలేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. పక్కనే వున్నాకంబాలపల్లి పిహెచ్సి ప్రభుత్వ ఆస్పత్రిలో సౌకర్యాలుండడంతో రెడ్యాల గడ్డిగ్గూడెం తండా గడ్డిగూడెం నడివాడ పంచాయతీ లా ప్రజలు ఈ రోడ్డు పై నుంచే వెళ్తారు ఈ రోడ్డు బాగాలేక ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే రోడ్డును బాగుచేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.



### రోడ్డు బాగుచేయించడమే నా ప్రధాన కర్తవ్యం ..

### మాజీ సర్పంచ్ వస్రం (రమేష్ నాయక్ )

గతంలో అనేక సార్లు ప్రభుత్వానికి విన్నవించినా అధికారులు ప్రజా ప్రతినిధులు ఈ రోడ్డు బాగు గురించి పట్టించుకోలేదు నా ప్రధాన కర్తవ్యంగా ఈ సారి రోడ్డును ప్రతిపాదిస్తున్న వెంటనే రోడ్డు వేసేవరకు అధికారులను ప్రజాప్రతినిధులను విడిచి పెట్టేదిలేదు ,

### ఉట్ల గ్రామా పంచాయతీ స్వతంత్ర అభ్యర్థి

### విజయావకాశాలు

### అభ్యర్థి యకాలక్ష్మి కి ప్రజల బ్రహ్మ రథం

**తొవ్వ స్వాగతం,డిసెంబర్ 7:'**

గూడూరు మండలం లోని ఉట్ల పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర పార్టీ కి విజయావకాశాలు మెండుగా కనిపిస్తున్నాయ్ గ్రామ ప్రజలు ఏకమై అభ్యర్థి ఊకే యకాలక్ష్మి ని ను ఎన్నికలో బరిలో నిలోచోబెట్టారు ఎంతమంది ఎన్ని ప్రలోభాలు పెట్టిన యకాలక్ష్మి కె మా మద్దతు వుంటుందని గ్రామా యువత మహిళలు పెద్దలు ముక్త కంఠం తో హామీ ఇస్తున్నారు . ఇక . రానున్న 5 ఏండ్లలో ఉట్ల గ్రామా పంచాయతీ ని అభివృద్ధికి అన్నివిధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు

# సర్పంచ్ గా ఆదరించి అవకాశం ఇస్తే.. అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తా

### తీగలవేణి భాజపా సర్పంచ్ అభ్యర్థి ఎస్ సాంబయ్య

### గ్రామంలో వార్డు సభ్యుల అభ్యర్థులతో కలిసి విస్తృత ప్రచారం



**తొవ్వ, నెల్లికుదురు, డిసెంబర్ 09**

గూడూరు మండలం తీగలవేణి గామా సర్పంచ్ గా ప్రజలు అవకాశం కల్పిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తీగలవేణి భాజపా బలపరిచిన అభ్యర్థి సోలం సాంబయ్య ప్రజలను కోరారు. మంగళవారం గ్రామంలో బీజేపీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన తాను స్థానిక నేతలతో కలిసి గ్రామా కూడలిలోని వివిధ షాపులు ఇండ్ల వద్ద విస్తృత ప్రచారం నిర్వహించారు తమ అమూల్యమైన ఓటును హ్యాండ్ బ్యాగ్ గుర్తుపై వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గతంలో పేరుకుపోయిన సమస్యలన్నిటినీ పరిష్కరిస్తానని స్థానిక భాజపా నేతలతో కలిసి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ సహకారం తో గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతానని ప్రజలకు తెలిపారు.అలాగే తనగ్రామానికి కావాల్సిన ముఖ్యమైన పనులను రైతు సేవ కేంద్రం ,బ్యాంకు నిర్మణానైకి కృషి నూతన పంచాయతీ కార్యాలయం మీ సేవ కేంద్రం , రామాలయం అభివృద్ధి , వైపైనా ధామం ,పారిశుద్యం , బండి హాస్పిటల్ , తదితర పనులను చేస్తానని హామీ ఇచ్చారు గతంలో ఎంతోమంది నేతలు వచ్చారని ఎవరు గ్రామాన్ని అంతగా పట్టించుకోలేదని నేను మొక్కవోని ధైర్యంతో పోటీలో నిలిచానని తనపై నమ్మకంతో ఈసారి అవకాశం ఇస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు మహిళలు తదితరులున్నారు.

# రైల్వే DRM ను కలిసిన మెగా మెయింటనెన్స్ డిపో సాదన కమిటీ!



తొవ్వ ,హైదరాబాద్ , డిసెంబర్ 09:

రైల్వే శాఖ ద్వారా మంజూరైన రైల్వే మెగా మెయిన్ టెనన్స్ డిపో నిర్మాణం మానుకోట లోనే నిర్మించుటకు ప్రాజెక్ట్ ను ఇతర ప్రాంతానికి తరలించే ప్రయత్నాల్ని నిలుపుదల చేయుట కోసం రైల్వే మెగా మెయింటనెన్స్ డిపో సాదన కమిటీ ఆద్వర్యంలో సికింద్రాబాద్ రైల్ నిలయంలో డివిజనల్ రైల్వే మేనేజర్ గోపాలకృష్ణన్ సంబందిత %×=ా% ప్లానింగ్ అధికారులను సాదన కమిటీ కన్వినర్ డా. డోలి సత్యనారాయణ, కో. ఆర్డినేటర్ మైస శ్రీనివాస్, కో కన్వీనర్ లు పిల్లి సుధాకర్, గుగ్గిళ్ల పీరయ్య మాదిగ, గోనె శ్యామ్ తదితరులు కలిసి మంగళవారం వినతి పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా వారు అధికారులకు వివరిస్తూ మహబూబాబాద్ లో అనువైన ప్రభుత్వ స్థలం, ప్రత్యేకించి గిరిజన ప్రాంతంగా అత్యంత నిరాదారణకు గురై గత 70 ఏళ్ళుగా ఎటువంటి పరిశ్రమ అభివృద్ధి కి నోచుకోని ప్రాంతానికి ఈ రైల్వే మెగా ప్రాజెక్ట్ వస్తే ఈ ప్రాంత అభివృద్ధి తో పాటు, ఉద్యోగ, ఉపాది అవకాశాలకు అవకాశం ఉంటుందని దయచేసి ఈ ప్రాంతంలోనే ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలని అధికారులకు పూర్తి స్థాయిలో వివరించి వినతిపత్రం అందజేశారు ఈ విషయం పై అధికారులు సానుకూలంగా స్పందించారు

# మాజీ ఎమ్మెల్యే ను కలిసిన తెలంగాణ ఉద్యమకారులు

**తొవ్వ ,ఇల్లందు , డిసెంబర్ 09:**



ఇల్లందు నియోజకవర్గానికి ఐదు పర్యాయాలు ప్రాతినిధ్యం వహించిన అలుపెరగని నిస్వార్ధ వామపక్ష రాజకీయ ఉద్దండుడు గుమ్మడి నరసయ్య వారి జీవితాన్ని ఇతివృత్తంగా తీసుకొని తీస్తున్న చిత్రం “గుమ్మడి నరసయ్య” . మంగళవారం కొత్తగూడెంలో పర్యటనలో భాగంగా సిపిఐ ఎం ఎల్ పార్టీ కార్యాలయంలో ఉన్న గుమ్మడి నరసయ్య కొత్తగూడెం సిపిఐ ఎంఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దా భిక్షం టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్ శవాలి జిల్లా నాయకులు జాటోత్ కృష్ణ మహబూబాబాద్ తెలంగాణ ఉద్యమ(జె.ఎ.సి) నేత పుట్ట మార్కండేయ , కొత్తగూడెం పద్మశాలి సంఘం యువజన నాయకులు కొండి గణేష్, బెజ్జి అఖిల్ కుమార్, మర్యాదపూర్వకంగా కలిసి వారి సేవలను గుర్తుచేసి వారికీ కృతజ్ఞత పూర్వక అభినందనాలు తెలియజేశారు వారి లాంటి నాయకులు ఈ 3 దశాబ్ద కాలంలో లేరని కొనియాడారు ఈ సందర్భంగా వచ్చిన నాయకుల తో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి ఆప్యాయంగా పలకరించి మాట్లాడి వారి కి చిత్ర విశేషాలు వివరించారు

# ప్రతీ సారి ఎన్నికలలో క్రొత్త అభ్యర్థులను ఎన్నుకుంటేనే అభివృద్ధి మేరుగు పడుతుంది

### డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షులు డా. వివేక్



**తొవ్వ, నర్సింహులపేట, డిశంబర్. 09**

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలకేంద్రానికి చెందిన డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు ఎర్ర దిలీప్ తండ్రి ఎర్ర వెంకట్రాం నర్సయ్య భా. జ పా నుండి సర్పంచ్ అభ్యర్థిగా నిలబడి విస్తృత ప్రచారం నిర్వహిస్తుండగా మంగళవారం ఉదయం డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షులు డా. వివేక్ పాల్గొని గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ ప్రతీ ఐదు సం. లకు ఒకసారి నిర్వహించే స్థానిక ఎన్నికల్లో క్రొత్త వారికి స్థానం కల్పించాలని అందువలన ప్రతీ ఐదు సం. లు పాలించిన నాయకుడు ఎవరు గ్రామాన్ని ఎంత అభివృద్ధి చేశారు అనేది ప్రజలకు స్పష్టంగా అర్ధం అవుతుందని అన్నారు. అనంతరం ఎర్ర వెంకట్రాంనర్సయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన 72 ఏండ్ల తరువాత గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా నిలబడేందుకు రిజర్వేషన్ అవకాశం వచ్చిందని అన్నారు. నేను ఉన్నత విద్యను అభ్యసించి గగ్రామాన్ని అభివృద్ధి చేయుటకు మాత్రమే నిలుచున్నా... పదవీ వ్యామోహం కాదు... ప్రజా సమస్యలు తన సమస్యలు గా భావించి వెంటనే పరిష్కార మార్గం చూపిస్తూ అందరికీ అందుబాటులో ఉంటానని గ్రామ అభివృద్ధి కొరకు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల భాజపా అధ్యక్షులు సూరబోయిన సతీష్, నాయకులు నెలకుర్తి సత్యనారాయణ రెడ్డి భా జ పా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే ధ్యేయంగా ఎన్నికల బరిలోకి స్వతంత్ర అభ్యర్థి నునావత్ మంగమ్మ నరేష్.

కేసముద్రం,డిసెంబర్ 09తొవ్వ:

గ్రామాభివృద్ధి దేయంగా స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల బరిలోకి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు




కేసముద్రం మండలం భూక్యారం తండా గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి నువ్వునావత్ మంగమ్మ నరేష్ తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, ప్రజల అవసరాలు తీర్చేలా ప్రజాసేవ చేసేందుకు ముందుకు వచ్చినట్లు మంగమ్మ నరేష్ తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి పరచడానికి, ప్రజాసంక్షేమానికి పాటుబడి స్వతంత్ర అభ్యర్థి కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.